నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు
PAGES : 16





మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్న కాట్రపల్లికి చెందిన యువకులు

# కారు జోరు..

## ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కారు జోరుమీదున్నది. ప్రత్యర్థి పార్టీలు ఓ వైపు అభ్యర్థులు దొరకక, సీట్ల సర్దుబాటు చేయలేక ఆగమవుతుండగా బీఆర్ఎస్ మాత్రం ఉత్సాహంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే అధినేత కేసీఆర్ సహా మంత్రులు కేటీఆర్, హరీశ్ వంటి ముఖ్యనేతలు ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలను చుట్టేయడంతో ఊపుమీదున్న గులాబీ అభ్యర్థులు ప్రజా ఆశీర్వాదం కోసం ప్రతి ఇంటి తలుపు తడుతున్నారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడంతో పాటు మ్యానిఫెస్టోతో ప్రజల వద్దకు వెళ్తూ ఓట్లు అభ్యర్థిస్తూ జనంతో మమేకమవుతున్నారు. ఇలా ఎక్కడికక్కడ ప్రచార ర్యాలీలు, ఆత్మీయ సమ్మేళనాలు, ఏకగ్రీవ తీర్మానాలు, చేరికలతో పాటు మ్యానిఫెస్టోకు సబ్బండ వర్గాల ఆదరణ లభిస్తుండడంతో ఊరూరా 'గులాబీ జోష్' కనిపిస్తున్నది. అలాగే శుక్రవారం వర్ధన్నపేట, మహబూబాబాద్ సెగ్మెంట్లలో ప్రజా ఆశీర్వాద సభలకు తర్వాత మిగతా చోట్లకూ బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రానుండడంతో శ్రేణుల్లో మరింత ఊపు రానున్నది.

*- వరంగల్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- మధ్య పేజీలో

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు
- 'మ్యానిఫెస్టో'ను స్వాగతిస్తూ మద్దతు తెలుపుతున్న సబ్బండ వర్గాలు
- రేపు వర్ధన్నపేట, మానుకోటలో ప్రజా ఆశీర్వాద సభలు
- హాజరుకానున్న అధినేత కేసీఆర్

## గులాబీ జోరు ప్రతిపక్షాలు బేజారు

- బంగారు తెలంగాణలో ప్రజలు భాగస్వాములు కావాలి
- ప్రజా సమస్యల పరిష్కారంపై విపక్షాలకు చిత్తశుద్ధి లేదు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు

12



మడికొండ : భట్టుపల్లిలో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## లక్ష మందితో ప్రజా ఆశీర్వాద సభ

- వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ సత్తా చాటాలి
- పకడ్బందీగా సభ ఏర్పాట్లు : వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- భట్టుపల్లిలో సభా స్థలి పరిశీలన

3

## బీఆర్ఎస్‌తో పోటీపడడం ఎవరితరం కాదు

- గత పాలకులు నియోజకవర్గాన్ని ఏనాడూ పట్టించుకోలేదు
- 'తూర్పు'ను అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తున్నాం
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్ఎస్ చేరిన కాంగ్రెస్ 34, 36వ డివిజన్ అధ్యక్షులు

3




కాంగ్రెస్ నాయకుడిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్



నల్లబెల్లి: బోల్లోనిపల్లెకు చెందిన నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి..

- ప్రతిపక్ష నేతలను ఆకర్షిస్తున్న సంక్షేమ పథకాలు
- సీఎం కేసీఆర్ పాలనకు ప్రజల జేజేలు
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

3